సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ఎల్ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న శ్రీనివాస్‌కు చికిత్స కోసం రూ.85 వేల ఎల్ఓసీని మధుసూదన్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా వచ్చిన రూ.45 వేల చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, వెంకన్న, పరశురామిరెడ్డి తదితరులున్నారు.

పూలే అవార్డుకు ఎంపిక



మహేందర్

రామంతాపూర్ : తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రామంతాపూర్‌కు చెందిన పూలే సేవా సమితి అధ్యక్షుడు బుర్ర మహేందర్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డును బుధవారం ప్రకటించింది. అవార్డును శుక్రవారం జరిగే జయంత్యుత్సవాల్లో అందజేస్తారని సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధి ప్రకటించారు.

చమురు ధరలను తగ్గించాలని నిరసన

జవహర్‌నగర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన చమురు ధరలను తగ్గించాలని సీపీఐ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, చమురు ధరలను పెంపును నిరసిస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య కాప్రా మండల అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ ప్రధాన రహదారిపై గ్యాస్, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా గ్యాస్, చమురు ధరలు తగ్గుతుంటే, దేశంలో పెరగడం విడ్డూరంగా ఉందన్నారు. పెంచిన ధరలను తగ్గించకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. స్వరూప, ఎల్లయ్య, సత్యం, సాగర్, మల్లిక, భారతమ్మ, నగేష్ తదితరులున్నారు.

ప్లేవే పద్ధతిలో పాఠాలు బోధించాలి

పోచారం: పిల్లలకు ప్లేవే పద్ధతిలో కార్యకలాపాలతో పాటు పాఠ్యాంశాలను బోధిస్తే సులభంగా నేర్చుకుంటారని ఫస్ట్ క్రై ఇంటెల్లిటాట్స్ ప్రీస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీజ అన్నారు. బుధవారం చౌదరిగూడలోని సాయిదుర్గానగర్‌కాలనీలో పాఠశాల ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు పాఠశాలలో క్రమశిక్షణ, సమయపాలన, నిర్ణీత కాలంలో వారి పనులను పూర్తిచేయడం నేర్చుకుంటారన్నారు. వారిని శారీరక, మానసికంగా దృఢంగా మార్చడానికి ప్రీ స్కూల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీవత్స, సెక్రటరీ రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ సుదర్శర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కావేరితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రయాణించే వృద్ధులు, మహిళలు, చిన్నారులకు దప్పిక తీర్చడానికి కొన్నేళ్లుగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలకు సేవలు అందించేందుకు నేటి యువత ముందుకురావాలని కోరారు. మశ్చేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్, బాలుయాదవ్, సాయిలు, మహేష్, లక్ష్మణ్‌యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం



కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్–1లోని ఫార్మా కంపెనీలో బుధవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్–1లోని బ్యాక్టోలాక్ ఫార్మా కంపెనీలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. గమనించిన సమీప కంపెనీల సెక్యూరిటీ సిబ్బంది సమాచారం మేరకు అప్రమత్తమై ఫైర్, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రాథమిక సమాచారం మేరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఆస్తినష్టం అంచనా వేయాల్సి ఉందని ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. అప్పటికే విధులు ముగించుకుని కార్మికులంతా వెళ్లిన తర్వాత అగ్నిప్రమాదం జరిగిందని పేర్కొన్నారు.

ఎంఎంటీఎస్ స్టేషన్ ఏర్పాటుకు హామీ

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ పరిసరాల్లో ఎంఎంటీఎస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం కార్పొరేటర్‌తో పాటు జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు నూర్ ఆధ్వర్యంలో ఆనంద్‌బాగ్ ఎంఎంటీఎస్ సాధన కమిటీ ప్రతినిధులు ఎంపీని కలిశారు. జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు నూర్ మాట్లాడుతూ.. పలు రైళ్లు మల్కాజిగిరి స్టేషన్ మీదుగా వెళ్లే అవకాశం కల్పించారన్నారు.
– చర్లపల్లి నుంచి తిరుపతికి వయా కర్నూల్ మీదుగా ప్రతి ఆది, శుక్రవారాలు తిరిగి అక్కడ నుంచి సోమ, శనివారం ప్రారంభమవుతుందన్నారు.
– శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలు మల్కాజిగిరి మీదుగా విజయవాడ వెళ్తుందని, గతంలో ఉన్న సికింద్రాబాద్ సిద్దిపేట రైలు మల్కాజిగిరి నుంచి ప్రారంభమవుతుందన్నారు. దీంతో చుట్టు పక్కల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మురళీకృష్ణ, నాగేశ్వరరావు, శాస్త్రి పాల్గొన్నారు.



ఎంపీ ఈటలతో కార్పొరేటర్ శ్రవణ్, డీఆర్‌యూసీసీ సభ్యుడు నూర్



ఎంపీ ఈటలకు వినతిపత్రం ఇస్తున్న స్థానిక బీజేపీ నేతలు

కారిడార్ పనుల జాప్యంపై ఎంపీ ఆగ్రహం

ఉప్పల్ : ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యంపై ఎంపీ ఈటల రాజేందర్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పనులు నత్తనడకన నడుస్తున్నాయని, పనులను వేగవంతం చేయాలన్నారు. లేదంటే తాను నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించారు. ఉప్పల్ డివిజన్‌లో పరిధిలోనే కాకుండా రాష్ట్రంలోనే ప్రధాన సమస్యగా ఉన్న ఉప్పల్ టు నారాపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యంపై ఉప్పల్ బీజేపీ నేతలు ఎంపీని కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులకు ఫోన్‌చేసి హెచ్చరించారు. శామీర్‌పేట ధర్మారెడ్డి, ఫణీందర్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి, బలవంతచారి, విఠల్ తదితరులున్నారు.

త్వరలో బీసీ సంఘాల జేఏసీ !

మల్లాపూర్: మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘ సేవకుడని, జేఏసీ నేత నల్లా రాధాకృష్ణ అన్నారు. బుధవారం నాచారంలోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముందుగా మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నేతలు మాట్లా డుతూ.. త్వరలో బీసీ సంఘాల జేఏసీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 11న పూలే జయంతిని ఘనంగా నిర్వహిస్తామన్నారు. పూలే బడుగు, బలహీనవర్గాల ప్రజల హక్కుల వర్గాల కోసం పోరాడిన మహనీయుడని వారిలో ఆత్మస్థైర్యం నింపారన్నారు. బీసీ ప్రతినిధులు దొంతుల శ్రీనివాస్, ఐతగోని రమేష్‌గౌడ్, రాజబాబు, విజయ్‌కుమార్, మధుముదిరాజ్, రమేష్ వెంకటేష్‌నేత, కరాటే శ్రీరామ్, అంజి, అమరేందర్‌రావు, వెంకటేశ్వర్లు, శివ. సంతోష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నల్లా రాధాకృష్ణ

నేడు రుద్ర పారాయణం

బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని సాయి బాలాజీ రెసిడెన్సీలో గురువారం ఈశ్వరి పీఠం సేవాసమితి ఆధ్వర్యంలో కోటి రుద్ర పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు అయాచితం రవిచంద్రశర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 గంటలకు శతరుద్ర పారాయణం, 11.15 స్వామివారి ఆగమనం, 11.30 గంటల నుంచి 12.30 వరకు స్వామివారి అనుగ్రహ బాషణం, ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. నాచారం క్షేత్రాదీశ్వరులు మధుసూదనానంద సరస్వతి స్వామివారి పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కార్పొరేటర్ పాదయాత్ర

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో సీసీ రోడ్డును కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బుధవారం ఆర్‌జీకే జంక్షన్ వద్ద దెబ్బతిన్న అండర్ గ్రౌండ్ డ్రైయిన్ లైన్, కాలనీలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి ఆయన అధికారులకు వివరించారు. డీఈ రఘు, ఏఈ రవళి, జలమండలి మేనేజర్ మల్లికార్జున్, నాయకులు సురేందర్‌రెడ్డి, మల్లికార్జున్, శివరాజ్, శివ, రాజుగౌడ్, శ్రీకాంత్, కాలనీ అధ్యక్షులు సూర్య, దేవేందర్, రవిభూషన్, రవీందర్, ఆనంద్, విశ్వం, వెంకటస్వామి, తివారీ తదితరులున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మల్కాజిగిరి: ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే గుర్తింపు వస్తుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం మల్కాజిగిరి చౌరస్తాలో గోగికర్ అరుణ్ కుమార్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కారంతో పాటు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందుబాటులో ఉండాలన్నారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, మల్కాజిగిరి ఇన్‌చార్జి లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, బీకే.శ్రీను, అశోక్‌రెడ్డి, ఉమేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏహెచ్‌పీఎస్‌లో కలర్‌ఫుల్ కార్నివాల్

బోడుప్పల్: బోడుప్పల్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో కలర్‌ఫుల్ కార్నివాల్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ కౌశిక్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. వినోదాత్మక, సరదా ఆటలు, మ్యాథ్స్ పజిల్స్, పప్పెట్ షో, మ్యాజిక్ షో నిర్వహించగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చదువుతో పాటు నూతన ఉత్సాహాన్ని, సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ సునీత, ప్రిన్సిపాల్ నీలిమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామంతాపూర్ : మేడ్చల్ జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రధాన రహదారి టీవీ స్టూడియో వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్, రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఓ పుణ్య కార్యం వంటిదన్నారు. వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పాండయ్య గుప్తా, సంతోష్ గుప్తా, కొత్తపల్లి రమేష్‌గుప్తా, నాగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రవణ్, విశ్వనాథ్, మంజునాథ్, నారాయణ, ఎర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలి



రవీంద్రభారతి స్కూల్‌లో స్నాతకోత్సవ వేడుకలు

మేడిపల్లి: రవీంద్రభారతి పాఠశాలలో బుధవారం స్నాతకోత్సవ వేడుకలు కనుల పండవగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సారాశాడిత్య హాజరై చిన్నారులకు పట్టాలను ప్రదానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుంచి సరైన మార్గంలో విద్యాబోధనలు చేయాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. తల్లిదండ్రులు, పాఠశాల సహకారంతో విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల డీన్ శిరీష, ప్రిన్సిపాల్ విజయభాను, డివిజన్ ఇన్‌చార్జి అఫీజ్ అధ్యాపకులు తదితరులున్నారు.

భారతి అల్ట్రాఫాస్ట్‌కు ప్రత్యేక గుర్తింపు

బోడుప్పల్: నిర్మాణ రంగానికి మెరుగైంది భారతి సిమెంట్ అని సంస్థ టెక్నికల్ ఇంజినీర్ బద్రి అన్నారు. చెంగిచర్లలోని శ్రీదుర్గ భవాని సిమెంట్ ఏజెన్సీ డీలర్ షాపులో బుధవారం తాపీ మేస్త్రీలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ 5 స్టార్ గ్రేడ్ అల్ట్రాఫాస్ట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. భారతి సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ముఖ్యంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులు, భవన నిర్మాణాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట రైతుసంఘం సభ్యుల ధర్నా



మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం సభ్యులు

సాక్షి,సిటీబ్యూరో: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ అన్నారు. రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. సాగయ్యే భూములన్నింటికీ యుద్ధ ప్రాతిపదికన రైతు భరోసా ఇవ్వాలన్నారు. రాష్ట్రస్థాయి పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలన్నారు. వర్షాలు, వడగళ్లతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. మిర్చి క్వింటాకు రూ.25 వేలు, పసుపు రూ.20 వేల ధర చెల్లించాలన్నారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెట్టుబడి సాయం రూ.6వేల నుంచి రూ.18 వేలకు పెంచాలన్నారు.

◆ అంతాయిపల్లి సర్వే నెంబర్ 87లోని కలెక్టరేట్ కార్యాలయం కోసం స్థానిక రైతులు కోల్పోయిన భూములకు నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు సాయిల్‌గౌడ్, సంధ్య, డీజీ నరేంద్రప్రసాద్, నిమ్మల నర్సింలు, బాపురాజు, ఎస్. వెంకటేష్, సహదేవ్, చీర్ల దర్శన్, కౌసల్య, పద్మ, కమలమ్మ, కలమ్మ రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కుషాయిగూడ: ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మీర్‌పేట–హెచ్‌బీ కాలనీ డివిజన్, ఫేజ్–1, శాంతి బిల్డింగ్ వీధిలో రూ.2 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు వివరించారు. భవిష్యత్తులో ఉప్పల్‌ను అభివృద్ధి పథంలో నిలిపి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, జలమండలి అధికారులు వేణుగోపాల్, ఏఈ లింగారావు, కాలనీవాసులతో పాటు స్థానిక నేతలు గుమ్మడి జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, పూస రమేష్ తదితరులున్నారు.



యూజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ ప్రభుదాస్

మురుగు పరుగు !



ఉప్పల్ వీటి కమాన్ రోడ్డుపై పారుతున్న మురుగు

ఉప్పల్: ఉప్పల్‌లో నాలాలు ఎక్కడికక్కడ పొంగుతూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉప్పల్ వీటి కమాన్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. సౌత్ స్వరూప్‌నగర్, న్యూ భరత్‌నగర్, అమృతకాలనీ, శ్రీశ్రీనగర్, మల్లికార్జుననగర్, స్వరూప్‌నగర్, ఎస్ఎస్‌కాలనీ, పద్మావతి కాలనీ, శేషసాయి కాలనీ ఇలా అనేక కాలనీలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం రాకపోకలతో బిజీగా ఉంటుంది. గత వారం రోజులుగా వరద నీటి కాల్వల మురుగుతో నిండి పొంగిపొర్లుతోంది. నిత్యం మురుగులోనే ప్రయాణించాల్సి వస్తుందని స్థానికులు అధికారుల తీరుపై మండి పడుతున్నారు. సంబంధిత అధికారులు ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా వారు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

కనులపండువగా శ్రీరాముడి పట్టాభిషేకం



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



పట్టాభిషేకం అనంతరం స్వామివారు

ఉప్పల్: ఉప్పల్ శ్రీరామచంద్రస్వామి దేవస్థానంలో సీతారామ కల్యాణ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు శ్రీరామచంద్రస్వామికి పట్టాభిషేకం నిర్వహించారు. బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక నేతలతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మోత్కూరి రాఘవదాస్, కృష్ణశర్మ, ఎంవీ.శర్మ, బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

అల్వాల్: క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు బుకీలను అరెస్ట్ చేసిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లోని నాగూర్‌జిల్లా ప్రాంతానికి చెందిన ముఖేష్ సంఖ్లా, అల్వాల్‌లో చెప్పుల దుకాణం నిర్వహించే కచ్చా నవరతన్, సీతాఫల్‌మండిలో స్వీట్‌షాప్ నిర్వాహకులు అజిత్‌సింగ్, బేగంబజార్‌కు చెందిన నిఖిల్ సాంఖ్లాలు ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు, అల్వాల్ పోలీసుల సాయంతో బుధవారం దాడిచేసి బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని వారి ఖాతాలో ఉన్న రూ.2,45,796ను ఫ్రీజ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీలో 'పోషణ్ పక్వాడా'

జవహర్‌నగర్: కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ జయ ఆధ్వర్యంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్వాల్ ప్రాజెక్ట్ సీడీపీవో స్వాతి హాజరై మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మొదటి 1000 రోజులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పోషణ్ పక్వాడా ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు.



జై బాపు, జైభీమ్, జై సంవిధాన్‌కు విశేష స్పందన

కుషాయిగూడ: కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన జై బాపు, జైభీమ్..జై సంవిధాన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి డివిజన్‌లో మూడో రోజైన బుధవారం కూడా కార్యక్రమం కొనసాగింది. చర్లపల్లి, గాంధీనగర్ చేపట్టిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. గాంధేయవాదాన్ని ప్రజలకు చేరువ చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో చైతన్యం నింపుతున్నట్లు వివరించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్ తదితరులున్నారు.



చర్లపల్లిలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

మైనంపల్లి ఆధ్వర్యంలో..

మల్కాజిగిరి: జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పీవీఎన్ కాలనీ నుంచి బీజేఆర్‌నగర్ వరకు ర్యాలీ నిర్వహించి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మైనంపల్లి నివాళులర్పించారు. దేశంలో రాజ్యాంగానికి విలువ నిస్తూ గాంధీ మార్గంలో ప్రజలకు సేవచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని అభిప్రాయపడ్డారు. హోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినా మంత్రివర్గంలో కొనసాగడం సిగ్గుచేటన్నారు. ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, అశోక్‌రెడ్డి, ఉమేష్‌సింగ్, బీకే శ్రీను, సత్యమూర్తి, సంపత్‌గౌడ్, వినోద్‌యాదవ్ తదితరులున్నారు.

హెచ్‌బీకాలనీలో కాంగ్రెస్ నేతల పాదయాత్ర..

కుషాయిగూడ: కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంహిదాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట–హెచ్‌బీకాలనీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్, ఉదయ్‌కిరణ్, సమ్మయ్య, సురేష్‌గౌడ్, శ్రవణ్‌గౌడ్, నరేందర్, మల్లికార్జున్, నవీన్, సూరి, కిషోర్, శ్రీకాంత్, నవీన్ రాజు, గోపాల్, బాలన్న, ప్రభావతి, సునీత, నిర్మల, రాణి, ఎల్లమ్మ తదితరులున్నారు.

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం..

మల్లాపూర్: భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నాచారం డివిజన్‌లో బుధవారం కాంగ్రెస్ సీనియర్ నేత వీఎస్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత కృష్ణారెడ్డి, నూతలకంటి రాజు, నరేష్, బండారి రఘు, గద్ద క్రాంతి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో ప్రదర్శనలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు